ప్రజాశక్తి

శనివారం 2 నవంబరు 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

పండుగ రోజు విషాదం

● వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 8 మంది దుర్మరణం

● మృతుల్లో ముగ్గురు వ్యవసాయ కార్మికులు ● ఇద్దరు స్నేహితులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, జి.కొండూరు : దీపావళి పండుగ రోజున జరిగిన రోడ్డు ప్రమాదాలు మృతుల కుటుంబాల్లో విషాదం నింపాయి. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో గురు, శుక్రవారాల్లో జరిగిన ఐదు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది దుర్మరణం పాలయ్యారు. ఎన్‌టిఆర్ జిల్లాలో రెండు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు, కృష్ణాజిల్లాలో జరిగిన మూడు ప్రమాదాల్లో నలుగురు మరణించారు.

కృష్ణాజిల్లా కంకిపాడు మండలం దావులూరుకు చెందిన చలసాని శివరామకృష్ణ (48), మిత్రుడు తుమ్మల వేణుగోపాలరావుతో కలిసి గుడివాడలో ఉంటున్న బంధువుల ఇటికి కారులో వెళ్లారు. తిరిగి వస్తుండగా పామర్రు- కత్తిపూడి జాతీయ రహదారిపై పామర్రు మండలం కొండాయపాలెం (కొత్త పెదమద్దాలి) గ్రామం వద్ద కారు అదుపు తప్పి పంట కాల్వలోకి దూసుకెళ్లింది. కారు నీటిలో మునగడంతో ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు. స్థానికులు కారు డోర్లను పగులగొట్టి మృతదేహాలను వెలికితీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పామర్రు ఎస్‌ఐ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అలాగే గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామానికి చెందిన సింహాద్రి ప్రసాద్ (40) పామర్రులోని ఓ కోచింగ్ సెంటర్లో డిఎస్‌సి శిక్షణ పొందుతున్న తన భార్యను దీపావళి పండుగ నేపథ్యంలో ఇంటికి తీసుకెళ్లడానికి విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారిపై వెళుతుండగా పామర్రు మండలం కురుమద్దాలి వద్ద కారు టైరు పంక్చరయ్యింది. దీంతో కురుముద్దాలి సమీపంలో డివైడర్‌ను ఢీకొంది. అదుపుతప్పిన కారు డోర్ తీసుకుని వెలుపలకు వచ్చేందుకు సింహాద్రి ప్రసాద్ కారులో నుండి బయటకు దూకాడు. అయితే ఆయన డివైడర్‌ను ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ రెండు ఘటనలపై పామర్రు పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే కంకిపాడు మండలం కోలవెన్ను వద్ద గురువారం రాత్రి రెండు బైక్‌లు ఢీకొని మాదాసువారిపాలెం గ్రామానికి చెందిన సింగంశెట్టి గణేష్ (18) మృతి చెందాడు.

ఎన్‌టిఆర్ జిల్లా జి.కొండూరు మండలం చెవుటూరు బైపాస్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌తో సహా ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. మైలవరం మండలం పుల్లూరు, ఎ.కొండూరు (మిగతా 2లో)

కృష్ణాజిల్లా కొండాయపాలెం వద్ద కాల్వలోకి కారు దూసుకెళ్లి మరణించిన శివరామకృష్ణ, వేణుగోపాలరావు; ఎన్‌టిఆర్ జిల్లా చెవుటూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో పరామర్శిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ తదితరులు

నెత్తురోడుతున్న రహదారులు

● ఆరు రోజులుగా వరుస ప్రమాదాలు

● 15 మంది దుర్మరణం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్న మాటలు నీటి మూటలుగా మారిపోతున్నాయి. వాహనాలను నడిపే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులతో ప్రయోజనం లేకుండాపోతోంది. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోని జాతీయ రహదారులు రక్తమోడటం నిత్యకృత్యమైంది. రోడ్లపై వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ రెండు జిల్లాల్లో గత ఆరు రోజుల్లో జరిగిన పది ఎనిమిది ప్రమాదాల్లో 15 మంది వరకూ మృత్యువాత పడ్డారు. తొమ్మిది మందికిపైగా గాయపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లాలో జి.కొండూరు మండలం చెవుటూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు చనిపోయారు. కంచికచర్లలో వాహనం ఢీకొని ఒకరు మృతిచెందారు.

కృష్ణాజిల్లాలో 11 మంది మృతి

మచిలీపట్నం-విజయవాడ, పామర్రు-కత్తిపూడి జాతీయ రహదారులపై గత రెండు రోజుల్లో జరిగిన మూడు ప్రమాదాల్లో ఐదుగురు మృతిచెందారు. మచిలీపట్నం - మచిలీపట్నం జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 65)పై పామర్రు మండలం పామర్రు, కురుమద్దాలి వద్ద జరిగిన రెండు ప్రమాదాల్లో (మిగతా 2లో)

మద్యం షాపు రద్దు చేసే వరకూ ఉద్యమం

దేవీనగర్ మహిళల నిరసనలో

సిపిఎం రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి

మహిళల నిరసనలో మాట్లాడుతున్న ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి

ప్రజాశక్తి - విజయవాడ : దేవీనగర్లో నివాసాల మధ్య మద్యం షాపు అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మహిళలు చేపట్టిన నిరసన కొనసాగుతోంది. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని దేవినగర్ ట్రెడ్‌సెట్‌కాలనీలో ఇళ్ల మధ్య మద్యం షాపు అనుమతిని రద్దు చేయాలని కోరుతూ స్థానిక మహిళలు గత కొన్ని రోజులుగా చేస్తున్న ఆందోళనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి సంపూర్ణ మద్దతునిచ్చి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాబూరావు మాట్లాడుతూ షాపు అనుమతిని రద్దు చేస్తున్నట్లు ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ (ఇఎస్), ప్రజాప్రతినిధులు రాతపూర్వక హామీనిచ్చేంత వరకు ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం షాపును రద్దు చేయాలని ప్రజలు రోజుల తరబడి ఆందోళన చేస్తుంటే... ఎన్నికల సమయంలో ఇంటింటికీ తిరిగి, ప్రజల ఓట్లతో గెలిచిన స్థానిక ఎంఎల్ఎ, ఇతర నాయకులు ఏమయ్యారని ప్రశ్నించారు. ప్రజలకు ఇబ్బంది లేని ప్రాంతాల్లోనే మద్యం షాపులకు అనుమతిస్తామని సిఎం చంద్రబాబు చెప్పారని, కానీ నివాసాల మధ్య షాపులకు లైసెన్స్‌లిస్తూ ప్రజల జీవితాలతో, వారి ఆరోగ్యాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యంబాబులతో ఘర్షణలకు దారితీసే విధంగా ప్రభుత్వం వ్యహరిస్తోందన్నారు. ఇళ్ల మధ్య మద్యం షాపులకు అనుమతివ్వడం సరికాదన్నారు. నాణ్యమైన మద్యం కాదని ప్రజలకు అవసరమైన నాణ్యమైన మంచినీరు, కందిపప్పు, విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజల జీవితాలు ఏమైనా పర్వాలేదని తమ ఖజానా నిండితే చాలన్నట్లుగా ప్రభుత్వం ఇష్టారాజ్యంగా మద్యం షాపులకు లైసెన్స్‌లిచ్చిందని విమర్శించారు. వీటిని వెంటనే రద్దు చేయాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే షాపును రద్దు చేసి, నిర్మాణాన్ని ఆపాలని కోరారు. స్థానికులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రత్తయ్యతోపాటు సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణరావు, నాయకులు కె.దుర్గా రావు, రమణ, వెంకటేశ్వరరావు ఐద్వా నాయకులు బి.సుజాత, షకీలా, ఆషా, దేవీనగర్ ట్రెండ్‌సెట్ కాలనీ కమిటీ సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

మహిళల నిరసనలో సిపిఎం రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు తదితరులు

ఉచిత గ్యాస్‌కు శ్రీకారం

● మంత్రి కొల్లు రవీంద్ర

● సిలిండర్ల పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా అర్హులైన పేద కుటుంబాలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించే దీపం-2 పథకానికి శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం స్థానిక 27వ డివిజను ఇనగుదురు పేటలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని, ఎపిఎస్‌ఆర్‌టిసి చైర్మన్ కొనకల్ల నారాయణరావు, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తదితరులతో కలిసి లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. లబ్ధిదారు మహమ్మద్ సుల్తానా గహానికి వెళ్లి ఉచితంగా అందించిన గ్యాస్ సిలిండర్‌తో స్టౌ వెలిగించి ప్రారంభించారు. అలాగే 27వ డివిజన్ ఫతుల్లాబాధలో రూ.3.69 లక్షల వ్యయంతో సిసి కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో 1.08 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, వీరికి ఏడాదికి మూడు సిలిండర్ల చొప్పున, ఏడాదికి రూ.3 వేల కోట్ల వ్యయాన్ని భరించి ఉచితంగా సిలిండర్లు అందించనున్నామని తెలిపారు. ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ ఒక్కో కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లను ప్రభుత్వం ఉచితంగా అందించి ఏడాదికి రూ.2500 లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ 2025 మార్చి 31లోగా గ్యాస్ బుక్ చేసుకున్న వారికి గ్యాస్ సిలిండర్ ధరను వారి ఖాతాల్లో తిరిగి ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. నాలుగు నెలలకోసారి ఏడాదిలో మూడు సిలిండర్లు ఉచితంగా పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌ఒ వి.పార్వతి, బందరు ఆర్‌డిఒ కె.స్వాతి, బందరు కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్‌వివిఎస్ బాపిరాజు, స్థానిక కార్పొరేటర్ చిత్తజల్లు నాగరాము, జన సేన నాయకులు బండి రామకష్ణ, బందరు మున్సిపల్ మాజీ చైర్మన్ బాబా ప్రసాద్, ఇలియాస్ పాష పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణ తదితరులు

సిపిఎం నేతలపై కేసు కొట్టివేత

వార్త మెయిన్‌లో

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

ప్రజాశక్తి - విజయవాడ : భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ చాంబర్లో ఏక్తా దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ నిధి మీనా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనకు కషి చేస్తామని, ఐక్యత, సమగ్రతకు పాటు పడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో డిఆర్‌ఒ వి.శ్రీనివాసరావు రావు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యాన సమైక్యతా రన్

జాతీయ సమైక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా గురువారం ఎన్‌టిఆర్ జిల్లా పోలీసులు విజయవాడలో సమైక్యతా రన్ నిర్వహించారు. తొలి ఉప ప్రధాన మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని విజయవాడ బెంజ్ సర్కిల్ నుండి సిటీ ఆర్మడ్ గ్రౌండ్స్ వరకు సమైక్యతా రన్ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ముఖ్య అతిధిగా పాల్గొని జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈరన్‌లో డిసిపిలు గౌతమి షాలి, ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి, కష్ణమూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసద్, ఎడిసిపిలు, ఎసిపిలు, సిఐలు, పోలీస్ సిబ్బంది, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు జాతీయ జెండాలను, వివిధ రకాల ప్లకార్డ్ చేతపట్టి రన్‌లో పాల్గొన్నారు. ఈ రన్ సిటీ ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండ్స్ వరకు సాగింది. అనంతరం సిపి అందరితో "దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితమవుతానని, అంతేగాక, ఈ సందేశాన్ని తోటివారందరిలో విస్తరింపచేయడానికి గట్టిగా కషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు.

ఛాయా చిత్రాలతో ఎన్నో అంశాలపై ప్రజలకు అవగాహన

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఛాయా చిత్రాల ద్వారా ప్రజలకు అనేక అంశాలను అవగాహన కల్పించవచ్చని, గత స్మృతులను నెమరువేసుకునే అవకాశం వీటి ద్వారానే కలుగుతుందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావు అన్నారు. బందరురోడ్డులోని బాలోత్సవ భవన్‌లో శుక్రవారం ప్రపంచ ఫొటోజర్నలిజం దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సజనాత్మకత సంస్కతి సమితి సౌజన్యంతో ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రాఫిక్ కౌన్సిల్ ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా జస్టిస్ మన్మథరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకతి మనిషిని ఇబ్బంది పెడితే ఎలా ఉంటుందో ఇటీవల వచ్చిన వరదలే నిదర్శనమని, అటువంటి వరదలలోని ఫొటోలు చూస్తుంటే గతంలో తమ కుటుంబంతో కలిసి వరదలలో బాధితునిగా ఉన్న సంఘటన గుర్తుకు వస్తోందని అన్నారు. నిర్వాహకులు శ్రీనివాసరెడ్డి ఫొటో జర్నలిస్టులను సత్కరించి వారిలో మనోధ్కైర్యాన్నిచ్చి ప్రోత్సహించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అవనిగడ్డ ఎంఎల్ఎ మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ దేశానికి చేస్తున్న సేవ ఇక్కడ ఏర్పాటుచేసిన ఛాయాచిత్రాల ద్వారా అర్థమవుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫొటోగ్రఫీకి సముచిత స్థానం కల్పించాలన్నారు. నిర్వాహకులు టి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఫొటో జర్నలిస్టులందరికీ ఇది ఒక వేదిక అని అన్నారు. న్యాయనిర్ణేతలుగా ది హిందూ రెసిడెంట్ ఎడిటర్ అప్పాజీ రెడ్డెం, నాగార్జునా యూనివర్శిటీ జర్నలిజం అండ్ మాస్‌కమ్యూనికేషన్ విభాగం హెడ్ కె.జ్యోతిర్మయ్, సోషల్ హిస్టోరియన్, డెవలప్‌మెంట్ యాక్టివిస్ట్ ఫ్రీలాన్సర్ జర్నలిస్ట్ కొంపల్లి .హెచ్.ఎస్.ఎస్.సుందర్ వ్యవహరించారు. ఈ ఎగ్జిబిషన్‌లో 100 మంది పాల్గొనగా, 38 మంది అవార్డులు గ్రహీతలుగా నిలిచారు. మొదటి, ద్వితీయ, తతీయ అవార్డులు, మెమోరియల్ అవార్డులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి గోకరాజు గంగరాజు, ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు సుందర్ కొపల్లి, కౌన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ ఎన్.సుబ్బారావు, నగర ప్రముఖులు, పోలవరపు సాంస్కతి సమితి గోళ్ళ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావు

విఎంసి కార్యాలయంలో ప్రతిజ్ఞ

ప్రజాశక్తి - విజయవాడ : సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం స్ఫూర్తిదాయకమని విజయవాడ నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి.చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద పటేల్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రీయ ఏకతా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో మేనేజర్ ఏయూబీ శర్మ, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ రజియా షబీన పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

పండుగ రోజు విషాదం

మండలం రామచంద్రపురం గ్రామాలకు చెందిన వ్యవసాయ కార్మికులు బొప్పాయి కోత నిమిత్తం నెల్లూరు జిల్లా పొదలకూరు గ్రామం వెళ్లారు. దీపావళి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వచ్చేందుకు బుధవారం రాత్రి మినీట్రక్ (అశోక్ లేలాండ్ దోస్త్)లో 12 మంది తిరుగు ప్రయాణమయ్యారు. గురువారం తెల్లవారుజామున ఎన్‌టిఆర్ జిల్లా జి.కొండూరు మండలం చెవుటూరు బైపాస్ రోడ్‌లో విజయవాడ వైపు వస్తున్న లారీ, మైలవరం వైపు వెళుతున్న మినీ ట్రక్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వ్యవసాయ కార్మికుడు కొనకళ్ళ నాగరాజు (20) అక్కడికక్కడే మృతిచెందాడు. 11 మందికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ముఠా మేస్త్రీ బొలగాని వెంకటేశ్వరరావు (40), మినీట్రక్ డ్రైవర్ సాయికుమార్ (28)ను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుదూ మరణించారు. సాయికుమార్‌కు ఇటీవలే వివాహం కాగా, నాగరాజుకు ఇంకా వివాహం కాలేదు. మృతుడు వెంకటేశ్వరరావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రెక్కాడితే గాని డొక్కడిని కుటుంబాల్లో ఈ రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదం నింపింది. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మండల కేంద్రమైన కంచికచర్లలో విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై శుక్రవారం గుర్తుతెలియని వాహనం ఢీకొని గంపలగూడెం మండలం వినగడప గ్రామానికి చెందిన కడియాల ప్రసాద్ (62) దుర్మరణం పాలయ్యాడు.

వ్యవసాయ కార్మిక సంఘం నేతల పరామర్శ

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే వ్యవసాయ కార్మికులు చెందారని విమర్శించారు. ఉపాధి హామీ ద్వారా గ్రామాల్లో పని దినాలు కల్పిస్తే కార్మికులు వలస వెళ్లే దుస్థితి వచ్చేదికాదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక పొట్టచేత పట్టుకొని కార్మికులు వెలస వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు, రెండు ఎకరాల సాగుభూమి చొప్పున, గాయపడిన వారికి రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మేకల నాగరాజు, పాలెం ఆనందరావు, పి.వెంకటేశ్వరరావు, మల్లికార్జునరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నెత్తురోడుతున్న రహదారులు

ముగ్గురు మృతి చెందారు. పామర్రు-కత్తిపూడి జాతీయ రహదారిపై ఇదే మండలంలోని కొండాయపాలెం వద్ద జరిగిన ప్రమాదంలో మరో ఇద్దరు మరణించారు. ఎన్‌హెచ్ 65పై గత నెల 26న పెనమలూరు మండలం గోసాల కూడలి వద్ద ద్విచక్రవాహనం ఢీకొని పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన జొన్నగుంట లక్ష్మీపతిరావు (67) మృతిచెందాడు. గోపువానిపాలెం కూడలి వద్ద రోడ్డు దాటుతున్న ఉయ్యూరు మండలం సాయిపురానికి చెందిన కృత్తివెంటి శ్రీనివాసరావు (51) ద్విచక్రవాహనం ఢీకొని మరణించాడు. గత నెల 27న చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారి 16పై చినవుటపల్లి మెడికల్ కళాశాల వద్ద ద్విచక్రవాహనం ఢీకొని నూజివీడు మండలం గొల్లపల్లికి చెందిన కంభంపాటి శబరి భవానీ(55), తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన ఎం.వెంకటపద్మకుమారి (55) మృతి చెందారు. గత నెల 30న ఇదే రహదారిపై పొట్టిపాడు వద్ద లారీ,ని వ్యాన్ ఢీకొన్న ఘటనలో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వ్యాన్ డ్రవర్ వల్లూరికోట రామచంద్రరావు (41) దుర్మరణం పాలయ్యాడు. కంకిపాడు మండలం కోలవెన్ను వద్ద గురువారం రాత్రి రెండు బైక్‌లు ఢీకొని మాదాసువారిపాలెం గ్రామానికి చెందిన సింగంశెట్టి గణేష్ (18) మృతి చెందాడు.

కొనసాగుతున్న ప్రమాదాలు

ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు జిల్లాలో మొత్తం 398 ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో 177 మంది మృతి చెందారు. 378 మంది క్షతగాత్రులయ్యారు. ఈ కాలంలో సగటున రోజుకు రెండు ప్రమాదాలు జరిగ్గా, ఒకరు మృత్యువాత పడ్డారు. ఇద్దరు చొప్పున క్షతగాత్రులయ్యారు. కృష్ణాజిల్లా పరిధిలో విస్తరించి ఉన్న జాతీయ రహదారులపైనే ఎక్కువగా ప్రమాదాలు సంభవించాయి. నాలుగు జాతీయ రహదారులపైన 190 ప్రమాదాలు జరగ్గా, 97 మంది మృతి చెందారు. వాహనాలను అతివేగంగా నిర్లక్ష్యంగా నడపడమే ప్రమాదాలకు కారణంగా అధికారులు చెబుతున్నారు. ఈనేపథ్యంలో రోడ్డెక్కాలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడుతోంది.

నాలుగు జాతీయ రహదారులపై ఇలా

జిల్లాలో 1500 కిలో మీటర్ల మేర ఆర్ అండ్ బి రహదారులు, 250 కిలో మీటర్ల మేర జాతీయ రహదారలు విస్తరించి ఉన్నాయి. ఈరోడ్లపై కొందరు వాహనదారులు 100 నుంచి 130 కిలో మీటర్ల వేగంతో వాహనాలు నడుపుతున్నారు. ఈ అతివేగమే ప్రమాదాలకు కారణమవుతోంది. గత ఆరు నెలల్లో కత్తిపూడి - ఒంగోలు జాతీయ రహదారి (ఎన్‌హెచ్) 216పై 49 ప్రమాదాలు జరగ్గా, 25 మంది మృతి చెందారు. 56 మంది గాయపడ్డారు. పెడన - నూజివీడు ఎన్‌హెచ్ 216హెచ్‌పై 28 ప్రమాదాలు జరగ్గా, 16 మంది మృతి చెందారు. 20 మంది గాయపడ్డారు. చెన్నై - కోల్‌కత్తా ఎన్‌హెచ్ 16పై 43 ప్రమాదాలు జరిగ్గా, 29 మంది మరణించారు. 29 మంది గాయపడ్డారు. మచిలీపట్నం-పూనే ఎన్‌హెచ్ 65పై 70 ప్రమాదాలు జరిగ్గా 27 మంది మృతి చెందారు. 67 మంది గాయపడ్డారు.

రెండు భారీ ప్రమాదాలో 11 మంది మృతి

చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారి 16పై బాపులపాడు మండలం కోడూరుపాడు గ్రామం వద్ద ఈ ఏడాది మే 27న జరిగిన ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడకక్కడే మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. కత్తిపూడి - ఒంగోలు జాతీయ రహదారి 216పై కృత్తివెన్ను మండలం సీతనపల్లి వద్ద జూన్ 24న జరిగిన ప్రమాదంలో అశోక్‌లైలాండ్ వాహనంలో వెళుతున్న ఆరుగురు మృతి చెందారు. మరో ఐదుగురు క్షతగాత్రులయ్యారు. ఈ రెండు ప్రమాదాల్లోనే 11 మంది మృతి చెందారు. ముందున్న వాహనాలను ఓవర్ టేక్ చేసే క్రమంలో అదుపు తప్పి ఈ రెండు ప్రమాదాలు జరిగాయి.

61 బ్లాక్ స్పాట్లు

కృష్ణాజిల్లాలో అత్యధికంగా ప్రమాదాలకు కారణమవుతున్న ప్రాంతాలను అధికారులు గుర్తించారు. 61 బ్లాక్ స్పాట్లలో వాహనాల వేగాన్ని నియంత్రించడానికి చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే ఆయా ప్రాంతాల్లో పోలీసులు బారికేడ్లను అడ్డుగా పెట్టారు.

మహారాజశ్రీ విజయవాడ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయవాడ
ఓ.ఎస్.నెం. 1863/2021

బిట్వీన్:
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ... ప్లయింటిఫ్
మరియు
సాంబారు వంశి ... డిఫెన్‌డెంట్
తండ్రి. సాంబారు నరసయ్య, డోర్ నెం.1-134, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, ఉండవల్లి, గుంటూరు జిల్లా - 522501.
.... డిఫెన్‌డెంట్

పై దావాలోని ప్రతివాది పై లోన్ రికవరీ నిమిత్తం పై దావా దాఖలు చేసినారు. వాది కోర్టు ద్వారా ప్రతివాదికి ఎన్నిసార్లు నోటీసులు పంపినను ప్రతివాది సదరు నోటీసులను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ద్వారా నోటీసు ప్రకటించడం అయినది. ఇందు మూలముగా పై ప్రతివాది ది.15-11-2024 తేదీ ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టు ఎదుట మీరు గానీ, మీరు నియమించిన ప్లీడరుతో కానీ హాజరు కావలసినదిగా తెలియజేయడం అయినది. కానీ యెడల మీ పరోక్షముగా పై దావా తీర్పు చెప్పుదురు అని ప్రతివాదికి ఇందుమూలముగా తెలియజేయడం అయినది.

/// పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
పొన్నాడ బద్రినాథ్, అడ్వకేట్
విజయవాడ. సెల్: 991288 2866

PASSPORT LOST

The General Public is hear by information that **I MOHAMMAD MOBEEN, W/O. MOHAMMAD IBRAHEEM,** age: 39 years ,#12-2-112, 2nd Floor, D.A.R Towers, Near VRL Transport, Near VRL Transport, Panja Center,Vijayawada (Urban), Vijayawada, Krishna, AP., Lost my passport bearing No.**M8048234, Date of Issue 09-04-2015, expiry Date : 08-04-2025, File No.H56068408388915,** issued at Hyderabad lost my original passport while travelling One town, panja center to Modern Foods, Moghalrajpuram, vja and inspite of my best efforts I am unable to trace it and it lost beyond recovery. If any body find please inform me on above adress. **Cell : 91772 35888**

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S No : 493/2022

పావులూరి వాసు బాబు .... వాది
మరియు
ఆరేటి సామ్రాజ్యం .... ప్రతివాది

To ప్రతివాది
ఆరేటి సామ్రాజ్యం
W/o లేటు శ్రీనివాసరావు
డోరు నెం 49-1-1/5,
కార్మే ల్ నగర్, గుణదల,
విజయవాడ టౌన్, ఎన్టీఆర్ జిల్లా.

పై నంబరు దావాలో శ్రీ కోర్టు వారు మీకు దావా నోటీసు జారీ చేసియున్నారు. కావున ఈ దావా గురించి నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల మీరు స్వయముగా గాని, అడ్వకేటు ద్వారా గాని తేది 20.11.2024 న ఉదయం 10.30 గం.లకు కోర్టు వారి ఎదుట హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

వాయిదా తేది : 20-11-2024

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి **జె.రామచంద్రరావు**
01-11-24 **B. Com,.B.L**
వాది తరపు అద్వకేటు
అద్దంకి

ప్రకటన

In The Court Of The Prl. Dist. Judge, Eluru, W.G.Dist
M.V.O.P.No.168/2024

Between:
Giridi Sai Sailaja ***...Petitioner***
AND
Kurukula Hemanth Gopiraju and Others ***...Respondents***

TO: Respondent No.2:
Mannem Bhanu, S/o. M.Raja Late, H.M., Aged Not Known, Owner of the Tourist Bus No.39VD0656, H.No.152, Saibaba Guidi Area, Prasadampadu, Vijayawada, Vijayawada Rural, NTR District.

పై నెంబరు కేసులో రెస్పాండెంటు అయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 26-11-2024వ తేదీకి వాయిదా వేసినారు. కావున ఆరోజు ఉదయం గం॥10:30 ని॥లకు మీరు శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వి.శైలజ
ఏలూరు, అడ్వకేట్, ఏలూరు.
23-10-24. సెల్: 94410 40010

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM SC&ST (Poa) Act AT SRIKAKULAM
MVOP No. 85/2023

Between: **Salla Bharatamma. & 2 Others** ...Petitioners
And: **Yalavarthi Suresh Babu & 2 Others** ...Respondents.

To
R-1. Yalavarthi Suresh Babu, S/o Late Veera Raghavayya, aged 53 years, residing at H.No.41-1/5-76, Near American Hospital, 4th Line, Indira Colony, Dwaraka Nagar, Krishna Lanka, Vijayawada, Driver of the Lorry bearing No.AP16TK-0549.
R-2. Vadlani Swathi, W/o V.Sudhakar, aged about 39 years, Hindu, resident of Door No.5/152, Pedda veedhi, Ward No.5, Gudivada, Krishna District, Owner of the Lorry bearing No.AP16TK-0549.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా, పై నంబరుగల పిటిషన్‌లో మీకు నోటీసులు కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **తేదీ 04-11-2024న ఉదయం: గం॥10-30 ని॥** లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ వాదనలు తెలియజేసుకొనవలెను. లేనిచో సదరు దావా మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

ఎన్ని రమేష్
న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్: **9908681094**

విజయభాస్కర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

విజయభాస్కర్‌కు సత్కారం

ప్రజాశక్తి - గుడివాడ : అబ్దుల్ కలాం జాతీయ అవార్డు గ్రహీత బొప్పన వెంకట విజయ భాస్కర్‌ని పోస్టల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యాలయ పాఠశాలలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పోస్టల్ సూపరింటెండెంట్ చల్లా అప్పారావు విద్యాలయ భాస్కర్‌ని దుశ్శాలువాతో సత్కరించి అయోధ్య రాముని స్టాంపు జ్ఞాపికను అందజేశారు. పోస్టల్ ఇన్స్పెక్టర్ ఎన్. శ్రీనివాస్, గోళ్ల ప్రసాద్, పోస్టల్ సిబ్బంది, విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుమ్మడి రామకృష్ణ తల్లి సుశీల శుక్రవారం మృతిచెందారు. స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్నియాను సేకరించి కంటి చూపు లేనివారికి నేత్రదానం చేయుటకు కుటుంబ సభ్యుల అంగీకారంతో ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు కార్నియాను సేకరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్, లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-కోడూరు : వాహనదారులు తమ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా రూల్స్ పాటిస్తూ డాక్యుమెంట్స్ అన్ని కలిగి ఉండాలని కోడూరు ఎస్సై చాణిక్య తెలిపారు. శుక్రవారం సాయంత్రం కోడూరు వంతెన సెంటర్లో వాహనాలు తనిఖీచేశారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన పత్రాలు లేని వారికి జరిమానాలను విధించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, అతివేగంగా వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు కూడా రహదారి భద్రత సూచనలను పాటించాలని ఆయన కోరారు.

అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనం నందు శుక్రవారం డాక్టర్ కాకాని ఆదిలక్ష్మి జయంతి సందర్భంగా ఆమె భర్త కాకాని జగన్మోహనరావు 100.మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్, లయన్స్ సభ్యులు సుభాష్ చంద్రబోస్, పెరుమాళు దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-నాగాయలంక : అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటామని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. నాగాయలంక మండలం పర్రచివర గ్రామంలో మెండు నాగమల్లేశ్వరరావుకు చెందిన రెండు పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోయింది. బాధిత కుటుంబాన్ని శుక్రవారం వెంకట్రామ్ పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం, దుప్పట్లు, నూతన వస్త్రాలు అందచేశారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చొరవతో ప్రభుత్వం ద్వారా పక్కా గహం మంజూరు చేస్తామన్నారు. బాధితులకు నాగాయలంక మండల టీడీపీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు (చంటి) రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగాయలంక సబ్ బ్రాంచ్ చైర్మన్ భోగాది శివ విష్ణువర్ధన్ 25 కిలోలు బియ్యం, హైజినిక్ కిట్, వంటపాత్రలు అందచేశారు. తహసీల్దార్ హరనాథ్ నిత్యావసర సరుకులు అందచేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ నాగాయలంక ట్రెజరర్ లేబాక నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు మునగాల కుటుంబరావు, టీడీపీ తెలుగు యువత మండల అధ్యక్షులు మేడికొండ విజయ్ పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

బాధితుడికి సాయం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి ఘంటసాల : రోడ్డు ప్రమాద బాధితునికి ప్రముఖ పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాస్ శుక్రవారం ఆర్థిక సహాయం చేశారు. ఘంటసాల మండలం చిట్టూర్పు గ్రామపంచాయతీ పరిధిలోని జోడుగూడెం దళితవాడకు చెందిన చిట్టూరి లోకేశ్వరరావు గత సంవత్సరం డిసెంబర్ 10వ తేదీన వక్కలగడ్డ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స అనంతరం గత 11 నెలలుగా ఇంటి వద్దే ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ బాధితుని ఇంటి వద్దకు వెళ్లి అతన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితునికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, పురిటిగడ్డ చంద్ర, భూపతి నాంచారయ్య, రేపల్లె ముసలయ్య, దోనె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యార్థిదశలో లక్ష్యాన్ని నిర్దేశించు కుని క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకుని ఉత్తమ పౌరులుగా మెలగాలని సుధీర్ టింబర్ డిపో అధినేత, లయన్స్ క్లబ్ ప్రతిని ది నూకల వెంకట సాంబశివరావు అన్నారు. సాంబశివరావు జన్మదినం పురస్కరించుకుని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఇస్మాయిల్, క్లబ్ అధ్యక్షుడు నేరేళ్ల తేజ, వాకర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏజీఅండ్‌ఎస్ఎస్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసి న కార్యక్రమంలో నలుగురు విద్యార్థులకు పోత్సాహక బహుమతిగా రూ.20 వేలు తన తల్లి తండ్రులు నూకల లింగమూర్తి, సుబ్బమ్మ విద్యాకానుక పేరిట సాంబశివ రావు అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయానికి దగ్గర దారులు ఉండవని పట్టుదల, దీక్ష, కఠోర శ్రమతో ఏదైనా సాధించవచ్చన్నది తన తండ్రి ఆదర్శమన్నారు. క్లబ్ జిల్లా క్యాబినెట్ అదనపు సెక్రటరి రావులపల్లి సుధాకర్, దినవ హిప్రసాద్, రాంబాబు, కుటుంబరాజు, నల్లా శ్రీనివాస్, హనుమంతరావు, సత్తార్, తిరుమలరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు సాయం అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధి నూకల సాంబశివరావు

ఆదర్శ సౌర గ్రామాలను గుర్తించాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఆదర్శ సౌర గ్రామాల ఏర్పాటుకు అర్హత ఉన్న గ్రామాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆదర్శ సౌర గ్రామాల ఏర్పాటుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సౌరశక్తిని ప్రోత్సహించేందుకు జిల్లాకు ఒక సౌరశక్తితో పనిచేసే గ్రామాన్ని రూపొందించాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి-సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన ఆదర్శ సౌర గ్రామాల కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో ఆదర్శ సౌర గ్రామాల కోసం మొదటిగా జిల్లాలో 5 వేలు పైబడి జనాభా కలిగిన ఐదు రెవెన్యూ గ్రామాలను వచ్చే సమావేశం నాటికి గుర్తించాలని సూచించారు. ఆయా గ్రామాలలోని ప్రభుత్వ భవనాలు, వీధి దీపాలు, మంచినీటి సరఫరా పథకాలు తదితర విద్యుత్ వినియోగానికి సంబంధించిన వాటికి పూర్తి స్థాయిలో సౌరశక్తి ఫలకాలు అమర్చడం జరుగుతు ందన్నారు. ఆరు నెలల సమయం గడిచిన అనంతరం పునరుత్పాదక ఇంధన సామర్థ్యం ఆధారంగా ఆదర్శ సౌర గ్రామాన్ని గుర్తిస్తామన్నారు. ఎంపికైన ఆదర్శ సౌర గ్రామానికి కేంద్ర ఆర్థిక సహాయం కింద రూ.కోటి నిధులు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ ఎం సత్యానందం, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, పీఎం సూర్య ఘర్ పథక నోడల్ అధికారి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మృతుడు గణేష్

ప్రజాశక్తి-కంకిపాడు : రెండు బైక్‌లు ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన కంకిపాడు మండలంలో గురువారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కంకిపాడు మండలం మాదాసువారి పాలెం గ్రామానికి చెందిన సింగంశెట్టి గణేష్ (18) గురువారం రాత్రి సుమారు పది గంటల సమయంలో బైక్‌పై కోలవెన్ను వెళుతుండగా కోలవెన్ను నుండి వేరొక బైక్‌పై వస్తున్న వ్యక్తి అతివేగంగా వేగంగా ఢీకొనగా గణేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని కంకిపాడు గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకు వెళ్ళగా వైద్యులు పరీక్షించి మరణించినట్లు తెలిపారు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంకిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో ఘర్షణ

ప్రజాశకి- పెడన : స్నేహితుల మధ్య తలెత్తిన ఘర్షణలో ఒక వ్యక్తిపై హత్యాయత్నం జరగ్గా అడ్డుగా వెళ్లిన మరొక వ్యక్తికి గాయాలైన సంఘటన పెడన పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పెడన పోలీసులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని కాపులవీధిలో నలుగురు స్నేహితులు మద్యం సేవించారు. సాయంత్రం మళ్ళీ మద్యం సేవించేందుకు సిద్ధమవ్వగా అలస్యంగా ఎందుకొచ్చావని నాగసుధీర్. పూషడపు హేమంత్ ప్రశ్నించాడు. దీపావళి టపాసులు ఇంటి వద్ద ఇచ్చి రావడంలో జాప్యమైందని నాగసుధీర్ బదులిచ్చాడు. దీంతో ఇరువురి మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణ చోటుచేసుకుంది. హేమంత్ ఖాళీ బీరు సీసాను పగలగొట్టి నాగసుధీర్ కంటిపై గాయపరిచాడు. అడ్డు వెళ్లిన కొల్లా కష్ణాంజనేయులుపై కూడా హేమంత్ దాడి చేయడంతో కష్ణాంజానేయులు చేతికి తీవ్ర గాయమైంది. ఇరువురిని స్థానికులు మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించగా నాగసుధీర్ పరిస్థితి విషమించడంతో గుంటూరు ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేశారు. కష్ణాంజానేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ జి సత్యనారాయణ హత్యాయత్నం కేసుగా నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

బ్యానర్ల దహనం కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఫోటోల బ్యానర్లను దగ్ధం చేసిన వైసిపి అభిమాని యువ నాయకులు బడే గౌతమును అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు శుక్రవారం నాగాయలంక మండలంలోని పర్ర చివర గ్రామంలో ఇల్లు కాలిపోయిన కుటుంబాన్ని పరామర్శించి తిరిగి వస్తుండగా గౌతమును అరెస్టు చేసి అవనిగడ్డ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సీఐ యువకుమార్ తెలిపారు ఈ మేరకు గౌతంపై కేసులు నమోదు చేసి న్యాయమూర్తి ముందు హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాలలో గురువారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఉప్పులేటి సుదర్శన్ లావణ్య దంపతులు ఇంటిలో లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగింది. ఇంటిలోంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇంటిలోని వస్తువులు, బీరువా, మంచం, పిల్లల పుస్తకాలు, ఇతర సామాగ్రి మొత్తం కాలిపోయాయి. వీరు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. అగ్ని ప్రమాద దాటికి ఇంటి స్లాబ్ బీటలు వారాయి. అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు వచ్చి మంటలను అదుపుచేశారు.

నాణ్యత పాటిస్తూ పనులు త్వరగా పూర్తిచేయాలి

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర

అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో విఎంసి చేపట్టిన పనుల్లో పురోగతి ఉండాలని, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ ఛాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో శాఖాధిపతులతో అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న పనులపై సమీక్ష సమావేశం కమిషనర్ నిర్వహించారు. నగరంలో విఎంసి చేపట్టిన పనులు, ఎంతవరకు పనులు, ఏమేం చేయాలి అనే దానిపై చర్చించారు. ఇంజనీరింగ్ విభాగం వారు చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని, ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని ఇంజనీర్లు అందరూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. గత కౌన్సిల్లో తీసుకున్న తీర్మానాలపై అధికారులు తీసుకున్న చర్యలు, వాటి పురోగతి అడిగి తెలుసుకున్నారు. ప్రజల కోసం, నగర అభివృద్ధి తీర్మానించిన కౌన్సిల్ ప్రతిపాదనలపై అప్రమత్తంగా ఉంటూ, ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి.ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సుపరింటెండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి.సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, జాయింట్ డైరెక్టర్ అమత్ డాక్టర్ లత, అసిస్టెంట్ కమిషనర్లు రెవెన్యూ, పాల్గొన్నారు.

పాలేరు బ్రిడ్జికి మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు రాష్ట్ర సరిహద్దు నేషనల్ హైవే 65 పై వరదల కారణంగా పాడైన పాలేరు బ్రిడ్జిని గురువారం సిపిఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రయాణికుల తరపున జగ్గయ్యపేట సిపిఐ నియోజకవర్గ, పట్టణ సమితులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆగస్టు నెల వరదల కారణంగా నేషనల్ హైవే 65 రాష్ట్ర సరిహద్దు పాలేరు బ్రిడ్జి అంచులు పాడై ఒక్కవైపే వాహనాల రాకపోకలు జరుగుతూ నేటికి రెండు నెలలు దాటుతుందని నేషనల్ హైవే అథారిటీ నిర్లక్ష్యం, చిల్లకల్లు టోల్‌గేట్ యాజమాన్యం మెయింటైన్స్ లోపభూయిష్టంతో పలు ప్రమాదాలు జరిగాయని, దీని వల్ల జరిగిన ప్రమాదాల్లో మృతి చెందిన ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయలు, క్షతగాత్రులుగా మారిన వారికి ఒక్కొక్కరికి యాభై లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించాలని కోరారు. నెలల తరబడి వాహనాల రాకపోకల్లో ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా పలు ప్రమాదాలకు కారకులైన నేషనల్ హైవే అథారిటీ, చిల్లకల్లు టోల్‌గేట్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు

నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో జమ్మి చెట్టు సెంటర్ వద్ద గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్థానిక నేతలతో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్ వట్టేం మనోహర్, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు చోడవరపు జగదీష్, కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, సర్పంచ్ సూరిబాబు, న్యాయవాది సత్యశ్రీనివాస్, పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పోటీల్లో పేటకు పతకాలు

విజేతలకు పతకాలు అందజేసిన ఎంఎల్ఎ శ్రీరాం (తాతయ్య)

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అమెచ్యూర్ ఆక్వాటిక్ అసోసియేషన్ వారు ఈ నెల 27వ తేదీ గుంటూరు మున్సిపల్ స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహించిన 5వ స్టేట్ ఛాంపియన్‌షిప్ ఈతల పోటీలో 19 పతాకాలు సాధించిన జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ సభ్యులను వేరువేరుగా జనసేన జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్, స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అభినందించి, సత్కరించారు. ఈ పోటీల్లో జగ్గయ్యపేటకు చెందిన గంజి మోహన బాబు (4 స్వర్ణం), అడ్డ గొట్టం రమేష్ బాబు (2 స్వర్ణం, 2 రజత), కోచ్ పొట్టాబత్తిన సందీప్ (2 కాంస్య), విస్లావత్ రామచంద్ర నాయక్ (1 కాంస్య), కొండూరు యలమంద రావు (1రజత, 2 కాంస్య), గోపనబోయిన శ్రీనివాసరావు (2 రజత, 2 కాంస్య), యండ్రాతి రామారావు (1 కాంస్య) పతకాలతో గెలిచిన వారికి అభినందనలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు, లక్ష్మి, డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మందాడపు శ్రీనివాసరావు, కార్యదర్శి కలాలి నరేష్, టీం మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్, ఉపాధ్యక్షులు కుర్ర శ్రీనివాస్, ఉప కార్యదర్శి గంధం రాంబాబు, తుమ్మడుపు నారాయణ, నాగమణి, యన్నాకుల రాంబాబు, సిద్దేపల్లి ఆదిలక్ష్మి, రాయపూడి నిహారిక, కూచిపూడి శ్రీనివాసరావు, వీర్ల శ్రీనివాసరావు, షేక్ వాహబ్, ఎ.సౌజన్య, షేక్ మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు

పైపులైన్ లీకేజీలను నివారించాలి

సిపిఎం 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ అబ్దుల్ ఖాదర్ సెంటర్లో ఎనిమిది అంగుళాల పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు చేపట్టి మంచినీటి సరఫరా కొరతను నివారించాలని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం డివిజన్ పర్యటనలో భాగంగా బోయి సత్యబాబు సంబంధిత విఎంసి అధికారులకు విజ్ఞప్తి చేశారు. డివిజన్లో అనేక ప్రాంతాల్లో వాటర్ పైప్ లైన్లు లీకేజీలు ఏర్పడి, వాటర్ వథాగా పోవడం వల్ల స్థానిక ప్రజలు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, పైప్‌లైన్ లీకేజీలను వెంటనే మరమ్మతులు చేసి మంచినీటి సరఫరాలో ఏర్పడుతున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

అర్హులకు పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి

పెన్షన్‌లు పంపిణీ చేస్తున్న సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సామాజిక సంక్షేమ ఫించన్లు అర్హులకు వెంటనే మంజూరు చేయాలని సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. పెన్షన్లు చెల్లింపుల్లో భాగంగా శుక్రవారం డివిజన్‌లో పలువురికి పెన్షన్లను కార్పొరేటర్ బోయి సత్యబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వర్‌లో ఏర్పడుతున్న లోపాలు సవరించాలన్నారు. పంపిణీలో సర్వర్ సక్రమంగా పనిచేయకపోవడం వలన సామాజిక సంక్షేమ పెన్షన్లు పూర్తిస్థాయిలో పంపిణీ జరగకపోవడంతో లబ్ధిదారులు వద్దులు, వితంతు మహిళలు, వికలాంగులు అనేక మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సర్వర్లో ఏర్పడుతున్న లోపాలను వెంటనే సరిచేసి, పెన్షన్లు పంపిణీ కాలపరిమితి అదనంగా పెంచి ప్రతి లబ్ధిదారునికి పెన్షన్ అందే విధంగా తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును కొనసాగించాలి

ప్రజాశక్తి - భవానీపురం : హైదరాబాద్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాల యం పేరును అలాగే కొనసాగిం చాలని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ శుక్రవారం మీడియా సమావేశంలో విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర సమరయోధుడైన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 56 రోజులు పాటు నిరాహార దీక్ష చేశారని కొనియాడారు. తెలుగు ప్రజలందరికీ ఎంతో చిరపరిచితులైన అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును మార్చాలనుకోవడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లితీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. యూనియన్ హాస్పిటల్స్ విజయవాడ వారిచే పలు రకాల వైద్య పరీక్షలు చేయటం జరుగుతుందని అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని తోట బజారుకు చెందిన పఠాన్ అజీజ్‌కు రూ.86,500, ముక్త్యాల మెయిన్ రోడ్డునకు చెందిన చిట్టిప్రోలు విజయలక్ష్మికి రూ.23,400ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎంఎల్ఎ రాజగోపాల్ తాతయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్ల జోజి, షేక్ అక్బర్, కరిసే రవి, సూర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని 13వ వార్డులో గల సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పటేల్ విగ్రహానికి జనసేన జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, ప్రముఖ హై కోర్టు న్యాయవాది ఇ వి జగన్నాథరావు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థులతో దీపావళి వేడుకలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో బలుసుపాడు రోడ్డులో గల అంబేద్కర్ గురుకుల (బాలికల) పాఠశాల నందు దీపావళి పండుగలకు వెళ్ళకుండా హాస్టల్లోనే ఉన్నటువంటి విద్యార్థులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తానే ప్రత్యేకంగా బాణసంచా కొనుక్కొని వెళ్లి దగ్గరుండి పండుగ నిర్వహించి విద్యార్థులతో బాణసంచా కాల్పించి, వారికి స్వీట్స్ పంచి దీపావళి పండగ యొక్క విశిష్టతను వివరించారు. విద్యార్థులంతా హ్యాపీగా ఫీలయ్యారు. ఈ సందర్భంగా ఒక మహిళ అయినటువంటి సత్యభామ నరకాసుడిని వధిస్తుంది. బాలికలు, మహిళలు ఆ విధంగా ధైర్యంగా ముందుకు ఎదగాలి అని ఎమ్మెల్యే రాజగోపాల్ వారికి తెలియజేశారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, తదితరులు

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం చిలకలపూడి ఐదో డివిజన్లో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014–19 అధికారంలోకి వచ్చే నాటికి రూ.200 మాత్రమే ఉన్న పెన్షన్ ఏకంగా రూ.1800 పెంచి రూ.2000 చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనన్నారు .సూపర్ సిక్స్ పథకా లను కూడా సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం అన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, బండి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కాశీ విశ్వేశ్వరరావుపాల్గొన్నారు. ప్రజాశక్తి-గూడూరు : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శు క్రవారం గూడూరులో వద్ధులకు వద్ధాప్య పింఛన్లు పంపిణీ చేశారు. ఉదయాన్నే గూడూరు చేరుకుని వద్దులైన లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి గొరిపర్తి లక్ష్మణరావు, గొరిపర్తి జయలక్ష్మి, బచ్చుల కష్ణ లకు వద్దాప్య పింఛన్లు ఒక్కొక్కరికి 4 వేల రూపాయల చొప్పున అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి రోజునే నూరు శాతం పింఛన్ల పంపిణీకి కషి చేయాలని సంబంధిత సచివాలయ సిబ్బందికి కలెక్టర్ సూచించారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ డికె బాలాజీ

పిజి మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబంధించి పిజి మొదటి సెమిస్టర్, ఎంబిఏ, ఎంసిఏ మొదటి సెమిస్టర్ పునఃమూల్యాంకనం ఫలితాలను విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య ఆర్ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు శు క్రవారం విడుదలచేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా. పి వీర బ్రహ్మాచారి తెలియజేశారు.

నైపుణ్య గణనకు ముమ్మర ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో నైపుణ్య గణన చేపట్టుటకు ముమ్మరంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డికే బాలాజీ అధికారులను విద్యాసంస్థల ప్రతినిధులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో నైపుణ్య గణన ఏర్పాట్లపై సంబంధిత అధికారులు, విద్యాసంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో 15 నుంచి 59 సంవత్సరాల వరకు వయసు కలిగి చదువుతున్న విద్యార్థుల నైపుణ్య గణనను చేపట్టాల్సి ఉందన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్క విద్యార్థికి ఈ సమాచారాన్ని తప్పనిసరిగా తెలియజేయాలన్నారు .ఒక షెడ్యూల్ను తయారుచేసి అన్ని ఐటిఐ, ఇంటర్, డిగ్రీ,ఇంజనీరింగ్, విశ్వవిద్యాలయాలు తదితర విద్యాసంస్థలను సందర్శించాలన్నారు. నైపుణ్య ఆప్ లో వారి వివరాలను నమోదు చేయాలన్నారు. ఇందుకోసం నోడల్ అధికారులను

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

గుర్తించి వారి పేర్లు హోదా వివరాలను నైపుణ్యాభివద్ది అధికారికి అందజేయాలన్నారు. నైపుణ్య గణనపై నోడల్ అధికారులకు, ఫ్యాకల్టీలకు వర్క్షాప్ గా శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నైపుణ్య అభివద్ది అధికారి నరేష్ కుమార్, కష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ కె. శోభన్ బాబు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సాల్మన్ రాజు, శిక్షణాధికారి వేణుగోపాల్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాలుకు 'పొట్లూరి' స్థల వితరణ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి సుందరయ్య కాలనీ ఏరియాలో నివసిస్తున్న గంగిరెద్దుల సంక్షేమంలో భాగంగా కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు మాజీ ఏఎంసీ చైర్మన్ పొట్లూరి బసవరావు రూ. 30 లక్షల విలువైన స్థలాన్ని వితరణగా గురువారం అందించారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు కోసం పని చేసిన పేదలైన గంగిరెద్దుల తరగతికి ఇచ్చిన హామీల్లో భాగంగా మూడు సెంట్లు స్థలం ఉచితంగా ఇచ్చినట్లు పొట్లూరి తెలిపారు. దీపావళి పండుగ రోజున రిబ్బన్ కట్ చేసి స్థలాన్ని ఆ తరగతి పెద్దలకు అప్పగిం చారు. ఈ సందర్భంగా బసవరావు మాట్లాడుతూ.. గంగిరెద్దుల తరగతికి చెందిన వారితో తనకు ఎంతో అనుబంధం ఉందని, వారి అభ్యున్నతికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. వారంతా తనతో ఎప్పుడూ ముందుకు నడుస్తారన్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కూడా పేద ల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెబుతున్నారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వం, ఎమ్మెల్యే వెంకట్రావు సంయుక్తంగా పేదల పేటలో అభివద్ధికి, కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటుకు కషి జరుగుతుందన్నారు. అదేవిధంగా గౌడ తరగతి వారికి వెంకటేశ్వర స్వామి ఆలయం, యాదవులకు కష్ణుడి ఆలయం ఏర్పాటుకు కూడా పూర్తి సహకారం

రిబ్బన్ కట్ చేస్తున్న పొట్లూరి బసవరావు, ఉప సర్పంచ్ జాస్తి శ్రీధర్‌రావు

అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కేసరపల్లి ఉప సర్పంచ్ జాస్తి శ్రీధర్ రావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బాలకష్ణ, ఎంపీటీసీ సభ్యులు సొంటి జగన్, కెళ్ల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పొట్లూరి బసవరావు జన్మదిన వేడుకలను గ్రామంలో ఘనంగా నిర్వహించారు. చిన్ని యువసేన ఏర్పాటు చేసిన భారీ కేకును ఆయన కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. సర్పంచ్ చేబ్రోలు లక్ష్మి మౌనిక, తెలుగు యువత నాయకులు మండవ అన్వేష్, టిడిపి నాయకులు బాలకష్ణ, జనసేన నాయకులు రామకృష్ణ, సీతా రాముడు మదల, కృష్ణ, ఒగిరిన వీరయ్య, తెలుగు మహిళా నాయకులు మండవ లక్ష్మి పాల్గొన్నారు.\

10న డిఎస్సి ఉచిత శిక్షణ అభ్యర్థుల ఎంపికకు స్క్రీనింగ్ పరీక్ష

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం, సాంఘిక,గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తముగా ఎస్.సి./ ఎస్.టి అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ విధానంలో డిఎస్సి శిక్షణ ఇచ్చు నిమిత్తం అభ్యర్థుల ఎంపిక కొరకు స్క్రీనింగ్ పరీక్షను నవంబర్ 10.వ తేదిన నిర్వహిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ,ఉప సంచాలకులు షాహిద్ బాబు షేక్ తెలిపారు. మొదట నవంబర్ 3 వ తేదీన నిర్వహించ తలపెట్టిన ఈ పరీక్షను అనివార్య కారణాల వల్ల 10 తేదీకి మార్చామన్నారు. ఈ స్క్రీనింగ్ టెస్ట్ పరీక్షా ఆన్లైన్ మోడ్‌లో మాత్రమే నిర్వహించబడుతుందన్నారు. కావున ఉచిత డిఎస్సి శిక్షణను తీసుకొనుటకు దరఖాస్తు చేసుకొన్న ఎస్.సి/ ఎస్.టి అభ్యర్థులందరూ ఈ మార్పును గమనించాలని కోరారు.

చల్లపల్లి సుందరీకరణకు సిఎస్ఆర్ నిధులు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ : చల్లపల్లి సుందరీకరణలో భాగంగా మండలంలో డంపింగ్ యార్డు తొలగింపు, డ్రెయినేజీ నిర్వహణ తదితర అవసరాల కోసం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ డికే బాలాజీ తెలిపారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో శుక్రవారం ఆయన సిఎస్ఆర్ నిధుల వినియోగంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చల్లపల్లిలోని డంపింగ్ యార్డులో చెత్త నిల్వ, తడి పొడి చెత్త సేకరణ, డ్రైనేజీ, పారిశుద్ధ్యం నిర్వహణ తదితర అంశాలపై అధికారులను ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంబంధిత పనుల నిర్వహణ కోసం వెక్టా నూతన వాహనం కొనుగోలుకు సిఎస్ఆర్ నిధులను మంజూరు చేస్తామని, వాహనాన్ని ఉపయోగించి క్రమం తప్పకుండా పారిశుధ్యం నిర్వహం చాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ఆకుమర్రు మంచినీటి పథకానికి ఫిల్టర్ బెడ్లు, మైక్రో ఫిల్టర్ బెడ్ల ఏర్పాటుకు జిల్లా ఖనిజ నిధులతో పాటు ఎంపీ ల్యాడ్స్ నిధులను కేటాయిస్తామని అందుకు సంబంధించిన అంచనాలను తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నటరాజ్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ గౌడ్, సిపిఓ గణేష్ కష్ణ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకారం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షణ అధికారిగా ఆసుపత్రి నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ భానుమూర్తి నియామితు లయ్యారు. ఇప్పటివరకు సూపర్ డెంట్‌గా బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ సుందర చారి గుంటూ రు జిల్లా బదిలీ అవడంతో ఆయన స్థానంలో భానుమూర్తి కి ఆసుపత్రి సూపర్ డెంట్ గా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు అప్ప గిస్తూ ఉత్తర్వులు వెలువడటంతో శు క్రవారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన భానుమూర్తిని పలువురు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది మర్యాద పూర్వకంగా అభినందనలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న భానుమూర్తి

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో శుక్రవారం ఉమెన్ సేఫ్టీ, ఎనర్జీ ఎంబాసడర్ అనే వినూత్న అంశం పై జీవన నైపుణ్య కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా ఐ. రామేశ్వరి, అనలిటికల్ సైంటిస్ట్, ఏసిటి లాబ్, ఐపిడిఓ, డా. రెడ్డి లేబొరేటరీస్, హైదరాబాద్ వ్యవహరించారని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ . లక్ష్మణ రావు తెలిపారు. ఈ కార్యక్రమములో భాగంగా ముఖ్య అతిధి మాట్లాడుతూ మహిళలు భద్రత కోసం వివిధ రకాల యాప్ లు అందుబాటులో ఉన్నాయని వాటిని విని యోగించుకోవాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై అవగాహన అవసరమని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ . లక్ష్మణ రావుతో పాటు కోఆర్డినేటర్, డాక్టర్ టీ. బాలకష్ణ. మరియు అధ్యా పకులు డా. ఎస్.కె. అమీనా బీ, డా .వి రవీష, బి. సత్య శ్రీ పాల్గొన్నారు.



ఆకాశవాణిలో న్యూస్ రీడర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయవాడ : ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగంలో క్యాజువల్ న్యూస్ ఎడిటర్, క్యాజువల్ న్యూస్ రీడర్ కమ్ ట్రాన్స్‌లేటర్‌గా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగాధిపతి శ్రీసాయివెంపటి ఒక ప్రకటనలో తెలిపారు. క్యాజువల్ న్యూస్ ఎడిటర్ నియామకానికి అభ్యర్థులు ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత, జర్నలిజంలో డిగ్రీ లేదా పిజి డిప్లొమా లేదా ఎడిటింగ్, రిపోర్టింగ్‌లో ఐదు సంవత్సరాల అనుభవం ఉండాలని స్పష్టం చేశారు. అలాగే తెలుగు, ఆంగ్లభాషలలో ప్రావీణ్యత, కంప్యూటర్‌పై అవగాహన, ఆంగ్లం నుంచి తెలుగుకు అనువాదం చేయగల నైపుణ్యం, తెలుగులో టైపింగ్ నైపుణ్యం కలిగి ఉండాలన్నారు. అలాగే క్యాజువల్ న్యూస్ రీడర్ కమ్ ట్రాన్స్‌లేటర్ నియామకానికి అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీతోపాటు తెలుగు, ఆంగ్ల భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలని, ఆంగ్లం నుంచి తెలుగులో తర్జుమా చేయగల నైపుణ్యం, మంచి స్వరం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అలాగే రేడియో, టివి జర్నలిజంలో అనుభవం ఉండాలని, తెలుగు టైపింగ్‌తో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలని తెలిపారు. అభ్యర్థులు 21 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు కలిగి, విజయవాడ ప్రాంతంలో నివసించే వారు అర్హులని అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలలో ఒకటి నుంచి ఆరు రోజులు అసైన్‌మెంట్‌లను కేటాయిస్తా మన్నారు. ఈ నియా మకాలు శాశ్వత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు కావని, పిఎఫ్, ఆరోగ్య పథకం, క్వార్టర్స్, పెన్షన్ వంటి ప్రయోజనాలు ఉండబోవని స్పష్టం చేశారు. ఆసక్తి కలిగిన జనరల్ క్యాటగిరి అభ్యర్థులు రూ.354 రూపాయలు, ఎస్సి, ఎస్టీ, బిసి అభ్యర్థులు రూ.266 రూపాయలు దరఖాస్తు రుసుమును 'ప్రసార భారతి, ఆకాశవాణి, విజయవాడ' పేరుతో బ్యాంక్ డ్రాఫ్ట్ ఈనెల 8వ తేదీలోపు దరఖాస్తులను పంపాలన్నారు. దరఖాస్తులను ది హెడ్ ఆఫీసు, ఆకాశవాణి, పున్నమితోట, ఎంజి రోడ్, విజయవాడ -520010 చిరునామాకు పంపించాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9440674057 నెంబరును సంప్రదించాలని శ్రీసాయి వెంపటి కోరారు.

నేడు,రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ సీఎల్ వెంకట్రావు ఆ ధ్వర్యంలో గుడ్లవల్లేరులో శనివారం నుంచి రెండు రోజుల పాటు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ వైద్య శిబిరంలో వివిధ రుగ్మతలతో బాధ పడుతున్న రోగులకు కార్పోరేట్ వైద్యం సైతం అందించే విధంగా వైద్య పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఈ శిబిరంలో ఏలూరు సెయింట్ జోసఫ్ డెంటల్ కాలేజీ, విజయవాడ పీవీఆర్ మల్టీ స్పెషాల్టీ హాస్పటల్, విజయవాడ కామినేని హాస్పటల్, గుడివాడ హోమియో హాస్పటల్ వైద్యులతో పాటు హైదరాబాద్ మానసిక వైద్య నిపుణులతో వైద్య పరీక్షలను రెండు రోజుల పాటు నిర్వహించి, ఉచిత మందు లు అందజేయనున్నట్లు డాక్టర్ సి ఎల్ వెంకటరావు తెలిపారు.

తిరువూరులో విధులు బహిష్కరించిన న్యాయవాదులు

న్యాయవాదులపై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఘజియాబాద్‌లో కోర్టు హాల్లో లాయర్లపై పోలీసులు అనుచితంగా లాఠీచార్జి చేసిన సంఘటనపై శుక్రవారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నిపాక సుందర్రావు మాట్లాడుతూ న్యాయవాదులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జె.శ్రీనివాసరావు, బి.వెంకటరామయ్య, సంతోష్, ధనుంజయ, కిషోర్, అశోక్ కుమార్, రాయపూడి శ్రీనివాసరావు కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు : తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదులు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించారు. దాడికి పాల్పడిన పోలీసులపై చర్య లు తీసుకుని, న్యాయవాదులకు రక్షణ కల్పించాలని తిరువూరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌసుద్దీన్ డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో న్యాయ వాదులు సంకురాత్రి జనార్ధనరావు, మోదుగుమూడి శ్రీనివాసరావు, మేకల నాగేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న తహశీల్దార్ రాజకుమారి

రెవెన్యూ సదస్సులో 36 అర్జీలు

ప్రజాశక్తి - గంపలగూడెం : శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో 36 అర్జీలు వచ్చినట్లు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వీరభద్రరావు తెలిపారు. మండలంలోని కొత్తపల్లి, అమ్మిరెడ్డిగూడెం గ్రామాల్లో సదస్సులు జరిగినట్లు చెప్పారు. కొత్తపల్లిలో 19, అమ్మిరెడ్డిగూడెంలో 17 అర్జీలు వచ్చినట్లు వీరభద్రరావు వివరించారు. ఆయా సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తహశీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి తెలిపారు.

ఆర్యవైశ్యులకు శాశ్వత సభ్యత్వాలు

ప్రజాశక్తి - వత్సవాయి : ఆర్యవైశ్యులందరికీ మహాసభ శాశ్వత సభ్యత్వాలను నూతనంగా నమోదు చేయనున్నట్లు ఆర్యవైశ్య సంఘం జిల్లా తొలి అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ చిన్ని రామ సత్యనారాయణ నేతృత్వంలో ఈ నమోదు ఉంటుందన్నారు. వత్సవాయిలో ఆయన మాట్లాడుతూ ఈ సభ్యత్వం వల్ల భవిష్యత్తులో ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ కమిటీ నియామకంలోనూ, జిల్లా ఆర్యవైశ్య సంఘాల ఎంపికలోనూ, మండల సంఘాల ఎన్నికల్లోనుఓటు హక్కు కలిగి ఏదైనా పదవీ బాధ్యతలకు పోటీ చేయాలన్న అర్హత ఉంటుందన్నారు.

సభ్యత్వం అందజేస్తున్న దృశ్యం

ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండల స్థాయి ధాన్యం కొనుగోలు కేంద్రం శుక్రవారం ఆర్‌డిఒ కె.మాధురి సందర్శించారు. అనంతరం పిడిఎస్ గోడౌన్లో ఉన్న రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీకి సిద్ధంగా ఉన్న బియ్యం పంచదార జొన్నలు నూనె ప్యాకెట్ల స్టాకును పరిశీలించి వాటి నాణ్యత, తూకాలను వాటి రిజిస్టర్లను ఆమె తనిఖీ చేశారు. అనంతరం ఇక్కడ స్టాక్ అన్ని రిజిస్టర్లో సమస్యలు ఏమీ లేవని ఆమె తెలిపారు. అనంతరం కలగరలోని వరి పంట సేకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి.సుజాత విఆర్‌ఒ పార్థసారథి, గుడౌన్ సిబ్బంది ధాన్యం కొనుగోలు

కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కంచికచర్ల : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై రోడ్డుపై నడుస్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు గంపలగూడెం మండలం వినగడప గ్రామానికి చెందిన కడియాల ప్రసాదు (62) స్థానిక బాండ్స్ టైలరింగ్ షాపులో పనికోసం వారం రోజుల క్రితం వచ్చాడు. శుక్రవారం తెల్లవారు జామున ప్రధాన రహదారిపై నడుస్తుండగా విజయవాడ వైపు వెళ్లే గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య సుశీల, పిల్లలు వినగడపలో నివసిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పైపులైన్ లీకేజీల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని స్థానిక విలియంపేట పరిసర ప్రాంతంలో, పట్టణంలో 60 హెచ్‌పి మోటర్ సహాయంతో నడిచే పైప్‌లైన్ లీకేజ్ కావడంతో చైర్మన్ రాఘవేంద్ర గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఈరోజు ఉదయం 11 గంటల ప్రాంతంలో ఈ పైపులైన్ పగిలిపోవడం జరిగిందని, యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు ప్రారంభించడం జరిగిందని, ఈరోజు, రేపు 60 హెచ్‌పి మోటర్ ద్వారా మంచినీరు ఏర్పాటు చేసే వార్డులకు నీటి సరఫరా జరగదని, ఆ వార్డులకు మంచినీటి ట్యాంకర్ ద్వారా మంచినీటి సరఫరా అందజేస్తామని తెలిపారు. ప్రజలందరూ దీపావళిని జాగ్రత్తగా జరుపుకోవాలని, చిన్న పిల్లలపై దృష్టి సాధించాలని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించి దీపావళి కాంతులను ఆస్వాదించాలని, పట్టణ ప్రజలందరికీ

దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు, నకిరికంటి వెంకట్, టిడిపి నాయకులు పూసాల పుల్లారావు, దువ్వల రామకష్ణ, వడేఘర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ వర్ధంతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 40వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. ఆమె చేసిన సేవలను కొనియాడుతూ ఇందిరా గాంధీని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట టౌన్ ప్రెసిడెంట్ దాచేపల్లి వీరభద్ర రావు, బ్లాక్ వన్ అధ్యక్షులు సన్నే రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి



సిమ్మసత్తి శ్రీనివాస్ రావు, నియోజకవర్గ మైనారిటీనాయకులు షేక్ అజీజ్, సయ్యద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం పాత బస్టాండ్ బాబు జగజీవన్ రామ్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం అధికారులు, ఎన్‌డిఎ కూటమినేతలతో కలిసి దీపం పథకం – 2 ను ప్రారంభించి లబ్ధిదారులకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అందజేశారు. **జగ్గయ్యపేట :** ఎపిలో సూపర్–6 హామీల అమలులో భాగంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ పథకం అమలులో భాగంగా పట్టణంలోని చిల్లకల్లు రోడ్డులో గల హెచ్‌పి గ్యాస్ కంపెనీ వద్ద ఉచిత గ్యాస్ సిలిండర్‌లను అందజేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు రఘురామ్, స్థానిక ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదగా అందజేశారు. గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకుని డెలివరీ పొందిన 48 గంటల్లో డిబిటి ద్వారా లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్‌లో నేరుగా జమవుతుందని అన్నారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర రూ.894.92 గా ఉండగా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లతో ఒక్కో కుటుంబానికి రూ.2684 లబ్ది జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రంగాపురం రాఘవేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య

జగ్గయ్యపేటలో

రాష్ట్ర అవతరణ దినోత్సవం

ప్రజాశక్తి - కంచికచర్ల : ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం కంచికచర్లలో వాసవి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు.

తల్లి జ్ఞాపకార్థం బడికి గంట వితరణ

ప్రజాశక్తి - గంపలగూడెం : తల్లి జ్ఞాపకార్థం పాఠశాలకు సమయాన్ని తెలిపే గంటను ఏర్పాటు చేశారు. మండలంలోని ఊటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని జీవి కనకదుర్గ తన తల్లి జ్ఞాపకార్థం 40 వేల రూపాయలతో బడిగంటను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఈ గంటను టిడిపి సీనియర్ నాయకులు చెరుకూరు రాజేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమాలు హెచ్ఎం ఉమా మంజులాదేవి, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రంగాపురం గ్రామ పంచాయతీ శివారు రెడ్డికుంటకు చెందిన జల్లి రామకృష్ణ కుమారుడు జల్లి సాయికుమార్ పుట్టినరోజు సందర్భంగా ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీలి కార్యాలయం ఆవరణలో శుక్రవారం సాయంత్రం నిరుపేదలైన వారికి ప్రేమవిందు (అన్నదానం) నిర్వహించారు. సాయికుమార్, జల్లి దుర్గాప్రసాద్ సహకారంతో ఈ అన్నదానం ఏర్పాటు చేశారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విస్సన్నపేట లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్, డాక్టర్ శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ తబిత, డాకారపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం దీపం పథకం-2 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అవనిగడ్డలోని విజయకృష్ణ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచిత గ్యాస్ కనెక్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్, ఎంపీపీ తుంగల సుమతీదేవి, ఎంపీపీ రావి దుర్గావాణి, చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక, హరినాథ్, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తలసీల స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కార్యాలయంలో గన్నవరం మండల పార్టీ అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరావు అధ్యక్షతన ఉచిత గ్యాస్ సిలిండర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎంఆర్ఒ శివయ్య, గన్నవరం నియోజకవర్గ అబ్జర్వర్ వద్రాణం హరిబాబు , దొంతు చిన్న, జనసేన జిల్లా కార్యదర్శి చిమట రవి వర్మ పాల్గొన్నారు. అలాగే బాపులపాడు మండలం, రంగన్న గూడెం గ్రామంలో శుక్రవారం టిడిపి సీనియర్ నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి ఆధ్వర్యంలో దీపం- 2.0 పథకాన్ని ప్రారంభించారు. పంచాయితీ కార్యదర్శి ఎస్. పద్మ, గ్రామం ఎం.పి.సి.ఎస్. అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, గ్రామ టి.డి.పి. అధ్యక్షులు మొవ్వా వేణుగోపాల్ పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండల కేంద్రమైన గుడ్లవలేరు గ్రామపంచాయతీ వద్ద శుక్రవారం దీపం పథకాన్ని గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, కూటమి పార్టీల నాయకులతో కలిసి టీడీపీ నాయకులు వెనిగండ్ల రామకష్ణ (నాని) ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కూటమి పార్టీల నేతలు గ్యాస్ సిలిండర్లను అందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లోకరాజు, ఏవో మహమ్మద్ ఇమ్రాన్ ,మండల టిడిపి పార్టీ చాపరాల బాలాజీ,జంగం మోహన్ రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - నందివాడ(గుడివాడ) :** నంది వాడ మండలం జొన్నపాడు గ్రామంలో దీపం పథకాన్ని జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు వెనిగండ్ల రామకష్ణ(నాని) దీపం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కూటమి పార్టీల నేతలు గ్యాస్ సిలిండర్లను అందించారు. మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, కూటమి పార్టీల నాయకులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

అవనిగడ్డ మండలంలో..

నందివాడ మండలంలో...

గుడ్లవల్లేరు మండలంలో...

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్రీనివాస్

నేరాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - నందివాడ(గుడివాడ) : ప్రజలు సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని నందివాడ ఎస్.ఐ కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఆదేశాల మేరకు రూరల్ సీ.ఐ ఎస్ఎల్ఆర్ సోమేశ్వరరావు పర్యవేక్షణలో నందివాడ ఎస్సై కె. శ్రీనివాస్ శుక్రవారం రాత్రి మండలంలోని పోలుకొండ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఫోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమ నిబంధనలు, డయల్ 100, దొంగతనాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, ప్రస్తుతం తల్లితండ్రులు పిల్లలను ఎప్పటికప్పుడు వారి ప్రవర్తన కనిపెట్టుకుంటూ ఉండాలన్నారు. అక్రమ మద్యం రవాణా, బెల్ట్ దుకాణాలు నిర్వహించిన ఎవరైనా అలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ప్రోత్సహించిన పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా టపాసులు విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

ప్రజాశక్తి- పెడన : దీపావళి టపాసులను ఇళ్ల మధ్యన ఒక ఇంట్లో ఎటువంటి అనుమతులు లేకుండా విక్రయిస్తుండటంతో ఒక మహిళను పెడన పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని 11వ వార్డుకు చెందిన అబ్దుల్ సాహిని దీపావళి టపాసులను అనుమతులు లేకుండా విక్రయిస్తున్నట్లు సమాచారం రాగా మచిలీపట్నం డీఎస్పీ నుంచి సెర్చ్ వారెంట్ తీసుకుని తనిఖీలకు వెళ్లారు. తనికీల్లో పెడన ఎస్ఐ జి. సత్యనారాయణకు రూ.1.79లక్షలు విలువగల మందుగుండు సామాగ్రిని గుర్తించారు. దీంతో ఎటువంటి అనుమతులు లేకుండా ఇళ్ల మద్య దీపావళి టపాసులు విక్రయించడం నేరమని, సదరు మహిళను అరెస్ట్ చేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉయ్యూరు : నియోజకవర్గంలో షుమారు రూ.50 కోట్లతో గ్రామాలలో అభివృద్ధిపనులు చేస్తున్నట్టు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. గండిగుంటలో రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్ర భుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. అనంతరం గండిగుంటలో ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీలో బోడె ప్రసాద్ పాల్గొన్నారు. గ్రామంలో పింఛన్ల పంపిణీని ఆయన పరిశీలించారు. సర్పంచ్ గెత్తం అనుపమ, టీడీపీ నాయకు లు సాంబ శివరావు, వి, సత్యనారాయణ, ప్రవీణ్, ఎంపీడీవో శేషగి రిరావు ఇతర అధి కారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం గొడవర్రులో గొడవర్రు- రొయ్యూరు రహదారి నిర్మాణానికిక పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్ శు క్రవారం శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి నెరుసు రాజ్య లక్ష్మి, టిడిపి జనసేన సమన్వయకర్త ముప్పా రాజా, కంకిపాడు మండల పార్టీ అధ్యక్షులు సూదిమల్ల రవీంద్ర, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 9,10 తేదీలలో జరగనున్న కష్ణా జిల్లా శాఖ యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల కరపత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. యుటిఎఫ్ కార్యాలయం వద్ద ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి కనకారావు ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు కే జీవేందర్రావు, గౌరవ అధ్యక్షులు టీవీ ఆంజనేయులు, జిల్లా కౌన్సిలర్ కే రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ కార్యాలయం వద్ద స్వర్ణోత్సవ మహాసభలకు కరపత్రాలను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

డిఎస్‌సి ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :డిఎస్సీ అభ్యర్థులకు సమాన న్యాయం జరగాలంటే ఆఫ్ లైన్ లో పరీక్షను నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్. గైబువల్లి శుక్రవారం మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకున్న రోజునే మొదటి సంతకం చేసిన డిఎస్సీ నోటిఫికేషన్ నవంబర్లో విడుదల కానుందన్నారు.ఈ సందర్భంగా ఎస్. గైబువల్లి మాట్లాడుచూ డిఎస్సీ పరీక్ష ఆన్లైన్లో ఒక సబ్జెకు అభ్యర్థులకు ఒక్కసారే నిర్వహించలేరు కాబట్టి వేరు వేరు ప్రశ్నాపత్రాలు రావడం జరుగుతుందన్నారు. ఎస్జీటీ వారికైతే ఐదారు ప్రశ్నాపత్రాలు వేరువేరుగా వస్తాయని, దీనివలన సులభంగా ప్రశ్నాపత్రం వున్న అభ్యర్థులకు మేలు జరిగి ఉద్యోగం వస్తుందని ప్రశ్నాపత్రం కఠినంగా వున్న అభ్యర్థులు వెనుకబడి అన్యాయంగా ఉద్యోగం కోల్పోయే అవకాశం వుందన్నారు. కాబట్టి అందరికి సమాన న్యాయం జరగాలంటే డిఎస్సీ పశ్నాపత్రంను ఆఫ్లైన్ ద్వారానే నిర్వహించాలని కోరారు

ఇందిరాగాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : భారత రత్న మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 40వ వర్ధంతి సందర్భంగా కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనంలో శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం కాంగ్రెస్ నేతలు అబ్దుల్ మతీన్ ,కొడమంచలి చంద్రశేఖర్, చిలుకోటి ప్రసాద్, మహమ్మద్ ఆరిఫ్ ,కోకా ఫణి భూషణ్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

గుడివాడ అభివృద్ధికి నిధులు మంజూరు

ప్రజాశక్తి - గుడివాడ : పట్టణంలోని ధనియాల పేట, వాంబే కాలనీ, న్యూ ఇందిరానగర్ కాలనీలకు రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు చేస్తూ పురపాలక పాలన, పట్టణాబివృద్ధి శాఖలు ప్రత్యక్ష జీవో జారీ చేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీల అభివద్ధికి రూ.4 కోట్లు, 30వ వార్డు పరిధిలోని ధనియాల పేటలో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి రూ.3 కోట్లు, 28వ వార్డు పరిధిలోని వాంబే కాలనీ అభివృద్ధికి రూ.1.50 కోట్లు, ఇందిరానగర్ కాలనీలో రోడ్లు, డ్రైన్ల అభివృద్ధికి రూ.1.50 కోట్ల నిధులు విడుదలైెట్లు పేర్కొన్నారు.

బుచ్చి కోటయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : బందరు మాజీ పార్లమెంట్ సభ్యులు, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు కీర్తిశేషులు సనక బుచ్చి కోటయ్య 38వ వర్ధంతి అవనిగడ్డ ఎస్ బి కే గ్రంథాలయం ట్రస్టు వద్ద శు క్రవారం నిర్వహించారు. పార్టీ జెండాను సీనియర్ పార్టీ కార్యకర్త కర్రే సాంబశివరావు ఆవిష్కరించారు. అనంతరం బుచ్చి కోటయ్య చిత్రపటానికి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు మారుపోయిన పులిందర్రావు పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బుచ్చు కోటయ్య దివిసీమ లో పార్టీ నిర్మాణానికి ప్రజా ఉద్యమాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి కే ట్రస్ట్ చైర్మన్ కనక చూటే కన్నా రాజు, పరుచూరి ప్రేమ్ బాబు, నిండు బాలకష్ణ, పంచకర్ల నాంచారయ్య, పెరికే కాంతారావు పాల్గొన్నారు

విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో సిపిఐ ఆధ్వర్యంలో గుడివాడ నియోజవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల వెంకటనరసింహారావు పాల్గొన్నారు.అలాగే భారతదేశంలో మొదటి కార్మిక సంఘమైన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని ముఠా వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక నెహ్రూచౌక్ సెంటర్, ఏరియా ఆసుపత్రి సమీపంలోని ఏఐటియుసి జెండాలను యూనియన్ నాయకులు ఎగురవేశారు. జిల్లా కన్వీనర్ టి.తాతయ్య, గౌరవ అధ్యక్షుడు గూడపాటి ప్రకాష్‌బాబు, ఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల వెంకటనరసింహారావు, ఏఐటియుసి పట్టణాధ్యక్షుడు పి.శేషు, పి.రంగారావు, బాపనయ్య, గిరి పాల్గొన్నారు.

పుష్కర ఘాట్ వద్ద సౌకర్యాలు కల్పించాలి : విక్కుర్తి

ప్రజాశక్తి-అవనిగడ్డ : కార్తీక మాసం పుణ్యం స్నానాలు ప్రారంభమై నందున అవనిగడ్డ పంచాయతీ శివారు కొత్తపేట పుష్కర ఘాటు వద్ద కష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించే వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ పంచాయతీ అధికారులను కోరారు. శుక్రవారం ఆయన పుష్కర ఘాటును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కార్తీక పుణ్య స్నానాలకు వచ్చే మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పులిగడ్డ చంద్ర ఆయన అభిమానులు పాల్గొన్నారు

పుష్కర ఘాట్ ను పరిశీలిస్తున్న విక్కుర్తి శ్రీనివాస్ తదితరులు

అక్రమంగా వేప చెట్లు నరికివేత

- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు
- తరిగిపోతున్న కలప

ప్రజాశక్తి - జి.కొండూరు : వృక్షో రక్షతి రక్షితః అన్నారు. వృక్షాలు బాగుంటేనే మనకు సకాలంలో వర్షాలు. ఆరోగ్యవంతమైన గాలి. కానీ యథేచ్ఛగా కొందరు అక్రమార్కులు చెట్లను విచ్చలవిడిగా కొట్టి సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలోని చెవుటూరు గ్రామంలో గురువారం కొందరు కలప అక్రమార్కులు వేప చెట్లను కొట్టేశారు. ఏళ్ల తరబడి ఉన్న వేప చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామంలోని కొందరు రైతులు విషయాన్ని అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా సంబంధిత ఫారెస్ట్ బీట్ గార్డ్ అక్కడకు చేరుకుని అనుమతుల గురించి విచారించగా కలప నరికివేతకు ఎటువంటి అనుమతులు లేవని గుర్తించి అడ్డుకున్నారు.

అక్రమార్కులకు అధికారుల అండదండలు

ఈ అక్రమ కలప నరికివేతలో వోల్టా చట్టానికి అధికారులే తూట్లు పొడుస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి లక్షలు జీతాలు తీసుకుంటూ అక్రమార్కులకు చట్టంలో లొసుగులు తెలిసేలా వ్యవహరిస్తున్నారని వినికిడి. వేప చెట్లు అక్రమ నరికివేత గురించి అటవీశాఖ అధికారులు సమాచారం అందుకొని 24 గంటలు గడుస్తున్నా అక్రమార్కులపై చర్యలు శూన్యం. అక్రమార్కులకు అధికారులు కొమ్ము కాస్తున్నారని అనుమానంతో రైతులు మీడియా దష్టికి తీసుకురాగా దీనిపై పత్రికా ప్రతినిధులు అధికారులను వివరణ కోరగా కలప అక్రమంగా కొట్టిన వారి ఆచూకీ తెలియలేదని వారి దగ్గర అనుమతి లేకపోతే అక్రమంగా కలప కొట్టినందుకు వోల్టా యాక్ట్ ప్రకారం ఫైన్ కట్టి కలప తీసుకు వెళ్ళొచ్చని సాక్షాత్తు అధికారులే బదులిచ్చారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని అక్రమంగా కలప తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

చెవుటూరు గ్రామంలో పలుచోట్ల నరికిన చెట్లు

మహాసభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న వక్ఫ్ పరిరక్షణ సభ్యులు

3న నగరంలో 'వక్ఫ్ పరిరక్షణ మహాసభ'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

ఈ నెల 3న ఆదివారం సాయంత్రం 5 గంటలకు స్థానిక కుమ్మరిపాలెం ఈద్గాహ్ గ్రౌండ్స్‌లో వక్ఫ్ పరిరక్షణ మహాసభ ఏర్పాటు చేసినట్లు అమీన్, రఫీక్, జిజా కల్లాహ్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముస్లిం సోదర, సోదరీమణులందరూ అన్ని బేధ భావాలను పక్కనబెట్టి, మన ఐక్యతను చాటుతూ మహాసభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

యుటిఎఫ్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - తిరువూరు :

ఎన్నికల్లో ఉపాధ్యాయులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల సుందరయ్య డిమాండ్ చేశారు. యుటిఎఫ్ తిరువూరు మండలం మహాసభ స్థానిక సత్య బిఇడి కళాశాలలో బి.ప్రమీల అధ్యక్షతన జరిగింది. ప్రధాన వక్తగా హాజరైన సుందరయ్య మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలను విడుదల చేయాలని పిఆర్‌సిని ప్రకటించాలని, సిపిఎస్ ఉద్యోగులకు ఒపిఎస్ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతరం యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి.ప్రమీల, ప్రధాన కార్యదర్శిగా పి.నాగేశ్వరావు, గౌరవ అధ్యక్షులు ఎస్ కె.బాజీ, సహ అధ్యక్షులుగా ఎం.రవీంద్ర, టి.ఉమా దేవి, కోశాధికారిగా ఎం.ఏసుపాదం, కార్యదర్శులుగా పివి.రమేష్, జి.రాంబాబు, ఎం.ఇమ్మాని యేలు, ఎం.నాగేశ్వరావు, వి.గాయత్రి, కె.విజయవాణి, పి.వెంకటస్వామి, వి.కొండయ్య, ఎం.రాము, ఆడిటర్‌గా డి.సుదర్శన్, జిల్లా కౌన్సిలర్లుగా మీనుగు రాంబాబు, ఆర్.వినయ్ కుమార్ ఇ.వి.భరతకుమారి, ఉషారాణి తదితరులు ఎన్నికయ్యారు. ఈ సమావేశాలు యుటిఎఫ్ నాయకులు మచ్చా శ్రీనివాసరావు, డి.అపర్ణ, తదితరులు పాల్గొన్నారు

4న 'ఉమ్మడి కుటుంబం' ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

కుటుంబ సభ్యుల మధ్య అనుబంధం, అనురాగాల నేపథ్యంలో సాగే ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ 'ఉమ్మడికుటుంబం'. ఈ నెల 4 నుండి జీ తెలుగు ఛానల్ నందు ప్రసారం కానుందని ఛానల్ ప్రతినిధి కె.ఈశ్వర్ తెలిపారు. నగరంలోని ఛానల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. కుటుంబం విశిష్టత, ప్రాధాన్యం, కుటుంబ సభ్యుల మధ్యనున్న అనుబంధం, ప్రేమ, బాధ్యతలు, అనురాగాలను కొత్తకోణంలో చూపించనున్నారన్నారు. ఆకట్టుకునే కథతో రానున్న 'ఉమ్మడి కుటుంబం' నవంబర్ 4న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారమవుతుందని అన్నారు.

బుడమేరు ప్రభావిత ప్రాంతాల్లో ఎల్ఐసి ఉద్యోగుల సహాయ కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు అనుబంధంగా ఉన్న 'ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్' నాయకత్వంలోని ఎల్ఐసి ఉద్యోగులు, విజయవాడలోని బుడమేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పలు సహాయ కార్యక్రమాలను చేపట్టారు. ఇప్పటి వరకు సింగ్‌నగర్ ఫ్లైఓవర్ ప్రాంతం, న్యూ రాజరాజేశ్వరిపేట, శాంతినగర్, వాంబే కాలనీ, పాయకపురం, కండ్రిక, భవానిపురం వంటి ప్రాంతాల్లో ఇప్పటివరకు రూ.7లక్షల విలువైన 12కి పైగా సహాయ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాలలో భాగంగా, గురువారం, భవానిపురం ప్రాంతం సమీపంలోని ఐరన్ యార్డ్ ఏరియాలో ఉన్న "ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ అల్పసంఖ్యాక గురుకుల పాఠశాల"కి ఒక రిఫ్రిజిరేటర్ అందచేశారు. వృద్ధుల అనాథ ఆశ్రమంలో ఒక 'టేబుల్-టాప్ వెట్-గ్రైండర్', 'పెద్ద ప్రెషర్ కుక్కర్, దుప్పట్లు అందించారు. గొల్లపూడి సమీపంలో ఉన్న ఎస్.కె.సి.వి.ట్రస్ట్ కి నిత్యావసర సరుకులు అందచేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి, జీ.కిషోర్ కుమార్ మాట్లాడుతూ విజయవాడలోని బుడమేరు-వరదలు ప్రజలకు, వారి ఆస్తులకు భారీ నష్టం కలిగించాయని అన్నారు. న్యూ రాజరాజేశ్వరిపేటలో, దాదాపు 3000-మంది వరద ప్రభావిత ప్రజానీకానికి మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశామని, ఉద్యోగుల నుండి సేకరించిన ఉపయోగకరమైన పాత రెడీమేడ్ బట్టలను విజయవాడలోని వాంబేకాలనీ స్లమ్ ఏరియాలో నివసిస్తున్న అత్యంత నిరుపేద ప్రజానీకానికి పంపిణీ చేశామని తెలిపారు. కళాధర్ మాట్లాడుతూ ఎల్ఐసి ఉద్యోగుల యూనియన్ ఇప్పటివరకు పంపిణీ చేసిన సహాయ సామగ్రి దాదాపు 4000-మంది వరద బాధితులకు మరియు వారి కుటుంబాలకు చేరిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్ నాయకులు..జి.కిషోర్ కుమార్, జె.సుధాకర్, పెన్షనర్స్ యూనియన్ నాయకులు పి.కృష్ణ, ఎం.ఎన్.పాత్రుడు పాల్గొన్నారు.

బాధితులకు వస్తువులు, నిత్యావసర సరుకులు అందజేస్తున్న దృశ్యం

జడ్జికి చిత్రపటం అందజేస్తున్న పురోహితులు

వేణుగోపాల స్వామిని దర్శించుకున్న జడ్జి

ప్రజాశక్తి - గంపలగూడెం : ఖమ్మం జిల్లా ఫ్యామిలీ కోర్టు న్యాయ నిర్ణీత జడ్జి అనురాధ నెమలి శ్రీ వేణుగోపాల స్వామివారిని దర్శించుకున్నారు. పురోహిత తబృందం ఆలయ మర్యాదలతో స్వాగతించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనురాధకు శ్రీ స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు.

చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - వత్సవాయి : విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రాజెక్టు బాలల అధికారి రాజేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలో వెంకటేశ్వర హైస్కూల్లో బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చట్టాలపై అవగాహన లేక నేరచరిత్రగా మారిపోతున్నారని అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. గంజాయి, మద్యపానం, దొంగతనాలు, సెల్ ఫోన్లు దూరంగా ఉండి చదువుపై దష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ జె.లక్ష్మి భార్గవి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమణి, సూపర్వైజర్ బీబీజాన్ అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పారదర్శకంగా దీపం-2 అమలు

- ఇన్చార్జి కలెక్టర్ డా. నిధి మీనా, ఎంఎల్ఎ గద్దె రామ్మోహన్

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అత్యంత పారదర్శకంగా దీపం-2 పథకం అమలుకు చర్యలు తీసుకున్నామని, లబ్ధిదారులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తెలిపారు. శుక్రవారం విజయవాడలోని పటమటలో ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్.. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి దీపావళి కానుకగా మహిళల సేవల్లో దీపం-2 పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీ వ్యాన్‌ను జెండా ఊపి ప్రారంభించి, లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభించారని.. జిల్లాలో ప్రస్తుతానికి దాదాపు 4.96 లక్షల మంది అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని అన్నారు. పథకం కింద లబ్ధి పొందేందుకు ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, ఆధార్ నంబర్, రైస్ కార్డు ఉండాలని, ఏప్రిల్-జులై, ఆగస్టు-నవంబర్, డిసెంబర్-మార్చి కాలానికి ఒక్కో సిలిండర్ చొప్పున ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏవైనా సమస్యలుంటే 1967 టోల్‌ఫ్రీ నంబరకు ఫోన్ చేయొచ్చని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధిమీనా సూచించారు. ఎంఎల్ఎ గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ దీపం-2 పథకం కింద గ్యాస్ సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోనే లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమవుతుందన్నారు.

పెన్షన్ల పంపిణీలో భాగస్వాములైన అధికారులు, ప్రజాప్రతినిధులు

ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్.. డీఆర్‌డీఏ అధికారులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్‌టీఆర్ భరోసా కింద జిల్లాలో 2,31,961 పెన్షనర్లకు రూ. 97.93 కోట్ల మేర పంపిణీకి సంబంధించిన కార్యక్రమం శుక్రవారం ఉదయం ఆరు గంటలకే ప్రారంభం కాగా.. జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, కార్పొరేటర్లు ముమ్మినేని ప్రసాద్, సీహెచ్ ఉషారాణి, హెచ్‌పీ గ్యాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.